# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 120 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం 24, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనిత రెడ్డి


## వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

- తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న చెల్లి
- అన్న రాహుల్ మెజార్టీని దాటేసి రికార్డ్ మెజార్టీ
- రికార్డ్ మెజార్టీపై సిఎం రేవంత్ హర్షం



**వయనాడ్,నవంబర్23(నమస్తే ఉదయం):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ తొలి అడుగులోనే విజయఢంకా మోగించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో భారీ విజయాన్ని దక్కించుకున్నారు. ఈ స్థానంలో తన సమీప అభ్యర్థిపై 3.94లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. దీంతో అన్నా చెల్లెల్లిద్దరూ లోక్‌సభ సభ్యులయ్యారు. తల్లి సోనియా ఇప్పటికే రాజ్యసభలో ఉన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక

మిగతా.. 2లో

## రెండు రాష్ట్రాల్లోనూ అధికారం యధాతథం

- మహారాష్ట్రలో మహాయతి కూటమిదే అధికారం
- జార్ఖండ్‌లో మళ్లీ సత్తా చాటిన హేమంత్ సోరెన్
- జార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు





**న్యూఢిల్లీ,నవంబర్23(నమస్తే ఉదయం):** మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభల ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడయ్యాయి. మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి అఖండ విజయం సాధించింది. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. అటు ఝార్ఖండ్‌లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు భిన్నంగా జేఎంఎం కూటమి జోరు ప్రదర్శించింది. ఈ క్రమంలో ఈ రెండు పార్టీలు మరోమారు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఖాయమైంది. మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సౌత్ వెస్ట్‌లో భాజపా అభ్యర్థి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆధిక్యంలో ఉన్నారు. బారామతిలో ఎన్సీపీ అభ్యర్థి అజిత్ పవార్ ముందంజలో కొనసాగుతున్నారు. వర్లీలో శివసేన (యూబీటీ) అభ్యర్థి ఆదిత్య ఠాక్రే ఆధిక్యంలో ఉన్నారు. కోప్రిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ముందంజలో కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల సరళి ప్రకారం.. మహారాష్ట్రలో మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లను దక్కించుకుని భారీ మెజార్టీ దిశగా సాగుతోంది. ప్రస్తుతం ఈ కూటమి 153 స్థానాల్లో గెలిచి, మరో 75 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 30 స్థానాల్లో విజయం

మిగతా.. 2లో



## రైతు సదస్సుపై సర్కారు దృష్టి

- బహిరంగసభలా కాదు.. అవగాహనసదస్సులా నిర్వహిద్దాం
- వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,నవంబర్23(నమస్తే ఉదయం):** ప్రజా ప్రభుత్వ విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న మహబూబ్ నగర్ లో జరుగనున్న రైతు సదస్సు పైన ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ముఖ్యమంత్రితో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైతులందరూ మహబూబ్నగర్లో ఏర్పాటు చేసే సదస్సులో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సభను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

మహబూబ్ నగర్ రైతుల సభను బహిరంగ సభలా కాకుండా.. రైతులకు అవగాహన కల్పించే సదస్సుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి

మిగతా.. 2లో

### హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాలు

- నివేదికకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,నవంబర్23(నమస్తే ఉదయం):** తెలంగాణ కోర్ అర్బన్ రీజన్ హైదరాబాద్ ప్రజల తాగు నీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించడానికి సంబంధించి సమగ్రమైన నివేదిక తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు వచ్చే నెల 1వ తేదీ వరకు టెండర్ల ప్రక్రియకు కార్యాచరణను రూపొందించాలని చెప్పారు.

జంట నగరాల తాగు నీటి అవసరాల కోసం 20 టీఎంసీల గోదావరి జలాలను తరలింపు అంశంపై జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి నీటి పారుదల శాఖ, జల మండలి అధికారుల సమావేశంలో సమీక్షించారు. హైదరాబాద్ తాగు నీటి అవసరాల కోసం కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటి తరలింపు ప్రణాళికలపై నివేదిక తయారు చేయాలని సూచించారు. నీటి లభ్యత, ఏ ప్రాజెక్టు నుంచి ఎంత మేరకు నీటిని తరలించాలి, ఎంత ఖర్చవుతుందన్న విషయాలపై పూర్తి అధ్యయనం జరగాలని ఆదేశించారు. ఈ విషయంలో మిషన్ భగీరథ అధికారులతో కూడా సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

## పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రజాపాలన - విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్యమంత్రి సమీక్ష



**హైదరాబాద్,నవంబర్23(నమస్తే ఉదయం):** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రమంతా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయోత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజాపాలన – విజయోత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై ముఖ్య మంత్రి సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ నెల 30వ తేదీన మహబూబ్నగర్‌లో రైతులకు అవగాహన కల్పించే రీతిలో రైతు సదస్సుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జర పాలి. ఆ వేదికగా గ్రూప్ 4తో పాటు వివిధ రిక్రూట్ మెంట్ల ద్వారా ఎంపికైన 9 వేల మందికి నియామక పత్రాలు అందించాలి. డిసెంబర్ 1 వ తేదీ నుంచి శాఖల వారీగా నిర్దేశించిన మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఈ వారం రోజుల్లో జరిగేలా ప్రణాళికను రూపొందించాలి. తొలి ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికతో పాటు భవిష్యత్తు ప్రణాళికను ప్రజల

మిగతా.. 2లో

### అది ఫార్మాసిటీ కాదు.. ఇండస్ట్రియల్ కారిడార్

- కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటు
- వామపక్ష నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,(నమస్తే ఉదయం):** కొడంగల్‌లో ఏర్పాటుచేసేది ఫార్మాసిటీ కాదని, ఇండస్ట్రి యల్ కారిడార్ మాత్రమేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను కలిసేందుకు వచ్చిన

మిగతా.. 2లో

## పట్టు వదలని 'విక్రమార్కుడు'

- జార్ఖండ్‌లో కాంగ్రెస్ కూటమి ముందంజ
- 81 స్థానాలకు గాను 49 స్థానాల్లో ముందంజ
- ఫలించిన భట్టి విక్రమార్క కృషి
- ఏఐసీసీ సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపైనర్‌గా తీవ్రంగా శ్రమించిన భట్టి
- జార్ఖండ్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నాలు
- రాజ్యాంగ పరిరక్షణ.. స్థానిక మైనింగ్, ఇతర వనరులు స్థానికులకే దక్కాలి అన్న రెండు అంశాలు ప్రధానంగా భట్టి విస్తృత ప్రచారం.. అవే గెలుపుకు పునాదులు



**హైదరాబాద్, నవంబర్23(నమస్తే ఉదయం):** పట్టు వదలని విక్రమార్కుడు భట్టి.. 40 ఏళ్ల కాంగ్రెస్ రాజకీయం, 20 ఏళ్ల పైబడి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా సుదీర్ఘ ప్రయాణం. ఎక్కడ, ఎప్పుడు ఓటమి ఎరగని ధీరత్వం. కాంగ్రెస్ భావజాలాన్ని నూటికి నూరు శాతం పనికి పుచ్చుకున్న వారు. ఆయన క్రమశిక్షణ, పట్టుదల, ఆచితూచి వ్యవహరించే శైలి, ఉన్నత విద్యావంతుడు, బహుభాషా ప్రవీణుడు, అన్నిటికీ మించి అధిష్టానంపై అచంచల విశ్వాసం.

మొత్తంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భట్టి విక్రమార్కను జార్ఖండ్ ఎన్నికల సీనియర్ పరిశీలకునిగా, స్టార్ క్యాంపెనర్‌గా, ఫలితాల ముందు రోజు అబ్జర్వర్‌గా నియమించింది. అధిష్టానం బాధ్యతలు

మిగతా.. 2లో




- నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి
- 1389 కొత్త బస్సుల కొనుగోలు
- టీజీఎస్‌ఆర్టీసీ పనితీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

## మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులు

**నవంబర్23(నమస్తే ఉదయం):** హైదరాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్‌ఆర్టీసీ) పనితీరుపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మహాలక్ష్మి–మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, కొత్త బస్సుల కొనుగోలు, లాజిస్టిక్స్, ఆర్థిక పరమైన అంశాలపై

మిగతా.. 2లో

## రేవంత్ అబద్ధాలకు 'మహా' గుణపాఠం

- రేవంత్ అబద్ధాలు వినని మహారాష్ట్ర ఓటరు
- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించారు
- తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మలేదు
- రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాలు, అసత్యాలు మాని ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్23(నమస్తే ఉదయం):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చెప్పిన అబద్ధాలకు అక్కడి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇక్కడ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండానే అన్ని హామీలు

మిగతా.. 2లో




## కేటీఆర్‌పై సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్

- అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు

**హైదరాబాద్, నవంబర్23(నమస్తే ఉదయం):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై హైదరాబాద్ నాంపల్లి స్పెషల్ కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలైంది. కేటీఆర్‌పై వ్యాపారవేత్త సూదిని సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్ ఫైల్ చేశారు. అమృత్ టెండర్లపై నిరాధారమైన ఆరోపణలు చేస్తుండడంతో తాను కోర్టుకెక్కినట్లు సృజన్ రెడ్డి వెల్లడించారు.

మిగతా.. 2లో

## వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదు

- మాదిగలకు అండగా కాంగ్రెస్ పార్టీ
- డిసెంబర్ 14 లోపు క్యాబినెట్ సబ్ కమిటీకి వన్ మెన్ కమిషన్ నివేదిక
- మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ




**నల్గొండ,నవంబర్23(నమస్తే ఉదయం):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నల్గొండలోని NG కళాశాల మైదానంలో జరిగిన మాదిగ, మాదిగ ఉపకులాల

మిగతా.. 2లో

# రేవంత్ అబద్ధాలకు 'మహా' గుణపాఠం

మొదటి పేజీ తరువాయి..

అమలు చేసినట్లు చేసిన దొంగ ప్రచారానికి మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణ ప్రజల రూ. 300 కోట్ల సొమ్ముతో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చి మహారాష్ట్రలో తిమ్మిని బమ్మిని చేద్దామనుకున్న రేవంత్ ఆటలు సాగలేదన్నారు.

మహారాష్ట్రలో కాంగ్రెస్ ఘోర ఓటమి నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలు అంటించారు.

తెలంగాణలో ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చకుండానే మహారాష్ట్రలో మహిళలకు రూ. 3000 రూపాయలు ఇస్తామని నయవంచన చేసే కుట్రను ప్రజలు గుర్తుపట్టారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణలో ఏదో పొడిచేశామని రేవంత్ రెడ్డి చేసిన అబద్ధపు ప్రచారాలను మరాఠా ప్రజలు నమ్మలేదన్నారు.

మీ ప్రచారాలు, ప్రసంగాలు, బ్యాగులు, ఛాపర్లు అన్ని కూడా కాంగ్రెస్‌ను ఘోర ఓటమి నుంచి కాపాడలేక పోయాయని విమర్శించారు.

మహారాష్ట్రలో అదానీని గజదొంగగా అభివర్ణించి తెలంగాణలో అదే అదానీతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న విషయాన్ని ప్రజలు గుర్తించారని కేటీఆర్ అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రిగా తన ప్రాథమిక కర్తవ్యంపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏడాది క్రితం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే పని మీద దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి కి కేటీఆర్ సలహా ఇచ్చారు.

### రానున్నది ప్రాంతీయ పార్టీల శకమే

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు, ప్రాంతీయ అస్తిత్వాలను చులకనగా చూసిన బీజేపీ రెండు జాతీయ పార్టీలను ప్రజలు తిరస్కరించారన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాల నాటి నుంచే దేశంలో సంకీర్ణ శకం మొదలైందని గుర్తు చేశారు. భవిష్యత్ లోనూ ఇదే ట్రెండ్ కొనసాగటం ఖాయమన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు సొంతంగా ఏ రాష్ట్రంలో కూడా ప్రభుత్వాలు ఏర్పాటు చేసే పరిస్థితిలో లేవని కేటీఆర్ చెప్పారు. జాతీయ పార్టీలకు అడ్డుగా నిలబడి రాష్ట్రాల అస్తిత్వం, అభివృద్ధి కోసం పోరాటం చేసే పార్టీలను వేధిస్తే ప్రజలే తిరగబడి బుద్ధి చెబుతామని జార్ఖండ్ ప్రజలు నిరూపించారన్నారు. హేమంత్ సోరెన్ ను వేధించిన కేంద్రానికి ఈ ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టారన్నారు. జార్ఖండ్ లో ఘన విజయం సాధించిన జార్ఖండ్ ముక్తి మోర్చా కు, ఆ పార్టీ అధ్యక్షులు హేమంత్ సోరెన్ కు కేటీఆర్ అభినందనలు తెలిపారు.

### ప్రాంతీయ పార్టీలతో అండతోనే మహారాష్ట్రలో బీజేపీ గెలుపు

మహారాష్ట్రలోనూ బీజేపీ గెలిచేందుకు ప్రాంతీయ పార్టీ నేతలు ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ లే కీలకమయ్యారన్నారు. ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత పెరగడం దేశ సమాఖ్య స్ఫూర్తికి, రాష్ట్రాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. భవిష్యత్తులోనూ కేసీఆర్ లాంటి బలమైన ప్రాంతీయ నాయకులను ప్రజలు ఆశీర్వదించి, అండగా నిలిస్తే దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధి ఆ తీర్పు దోహదం చేస్తుందని చెప్పారు.

### కాంగ్రెస్ చేతగానితనంతోనే బీజేపీ పురోగతి

మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమితో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలహీన పడుతుందని కేటీఆర్ చెప్పారు. గతంలో హర్యానాలో, ఇప్పుడు మహారాష్ట్రలో గెలుస్తుంది అని భావించినప్పటికీ రెండు రాష్ట్రాల్లో ప్రజల మనసులను ఆ పార్టీ గెలుచుకోలేక పోయిందన్నారు.

తెలంగాణ, కర్ణాటకలో మోసాలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఏమాత్రం మంచి అభిప్రాయం లేదని తేలిపోయిందన్నారు. బీజేపీకి బలమైన ప్రతిపక్షంగా కూడా నిలవలేని దయనీయ పరిస్థితిలో ఆ పార్టీ ఉందని చెప్పారు. కేవలం కాంగ్రెస్ చేతగానీ, అసమర్థ విధానాల కారణంగానే బీజేపీ మనుగడ కొనసాగుతుందని చెప్పారు. ప్రాంతీయ పార్టీలు బలంగా లేని చోట మాత్రమే బీజేపీ గెలుస్తుందన్నారు. తమ చేతగాని తనాన్ని, అసమర్థతను గుర్తించాల్సింది పోయి ఇప్పటికీ సిగ్గు లేకుండా ప్రాంతీయ పార్టీలను ఎలా అంతం చేయాలన్న కుట్రపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలను లేకుండా చేయాలన్న కుట్రలో కాంగ్రెస్ ఎక్కువ కాదు...బీజేపీ తక్కువ కాదన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి దేశంలో ప్రాంతీయ పార్టీలు ఉండొద్దన్నట్లుగా కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ లు ఎన్ని కుట్రలు చేసిన ప్రాంతీయ పార్టీలను ఏమీ చేయలేరన్నారు.

# రైతు సదస్సుపై సర్కారు దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. వ్యవసాయంలో వచ్చిన అధునాతన సాగు పద్ధతులు, మెళకువలను రైతులకు తెలియజేసేలా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖల అధ్వర్యంలో స్టాళ్లను ఏర్పాట్లు చేయాలని సూచించారు.

యూనివర్సిటీ అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగ పడేందుకు అందుబాటులోకి వచ్చిన వివిధ కంపెనీ వినూత్న ఉత్పాదనలన్నీఇక్కడ స్టాళ్లల్లో ఉంచాలని సీఎం సూచించారు. అధునాతన పరికరాలు, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్లు.. అన్నింటినీ అక్కడ ప్రయోగాత్మక ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రైతులందరూ 30న జరిగే సభకు అప్పటికప్పుడు వచ్చి వెళ్లే విధంగా కాకుండా, రైతులకు అవగాహన కల్పించేలా మూడు రోజుల పాటు మహబూబ్నగర్ రైతు సదస్సు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. 28వ తేదీ నుంచే ఈ స్టాళ్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

దీంతో రాష్ట్రంలోని రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు నిర్వహిం చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 23 లక్షల మంది రైతులకు ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ జరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో పేర్ల తప్పులు, కుటుంబాల నిర్ధారణ కారణాలతో కొందరికి రుణమాఫీ జరగ లేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివేదికను అందించారు.

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి. సీఎంవో స్పెషల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వయనాడ్‌లో ప్రియాంక భారీ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో ఈ స్థానంలో తన సోదరుడు రాహుల్ గాంధీ సాధించిన 3.64లక్షల ఓట్ల మెజార్టీని ప్రియాంక దాటేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3 లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.64 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాయ్‌బరేలీలోనూ విజయం సాధించడంతో ఆ తర్వాత ఈ స్థానాన్ని వదులుకున్నారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్య మైంది. అనంతరం ప్రియాంకరంగంలోకి దిగారు. ఝార్ఖండ్ తొలి విడత ఎన్నికలతో పాటుగా నవంబర్ 13న ఈ స్థానంలో పోలింగ్ జరిగింది. వయనాడ్ ఉప ఎన్నికల్లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ రికార్డు మెజారిటీతో ప్రభంజనం సృష్టించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ పేరిట నమోదైన మెజారిటీ రికార్డును ప్రియాంక బద్ధలు కొట్టారు.

## పండుగ వాతావరణం వెల్లివిరిసేలా
# ప్రజా పాలన విజయోత్సవాలు

మొదటి పేజీ తరువాయి..

ముందు ఆవిష్కరించాలి. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహించాలి. ఈ మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో సచివాలయ పరిసరాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ ప్రాంతమంతా తెలంగాణ వైభవం వెల్లివిరిసేలా ఉత్సవాలు నిర్వహిం చాలి. పరిసరాల్లో ఎగ్జిబిషన్ లాంటి వాతావరణం ఉండేలా వివిధ స్టాళ్లను ఏర్పాటు చేయాలి. మూడు రోజుల పాటు తెలంగాణ సంస్కృతి, కళారూపాలు ఉట్టి పడే కార్యక్రమాలతో పాటు మ్యూజికల్ షోలు, ఎయిర్ షో, కన్నుల పండువలా ఉండే డ్రోన్ షోలను నిర్వహించాలి. రాష్ట్రమంతటా అన్ని పాఠశాలలు, హాస్టళ్లు, కాలేజీల్లోనూ ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు నిర్వహించాలి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉత్సవ వాతావరణం ఉట్టిపడాలి. డిసెంబర్ 9 న సచివాలయ ముఖద్వారం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలి.

ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారులు, మేధా వులు, విద్యావంతులను, వివిధ రంగాల్లో ప్రతిభ సాధిం చిన వారందరినీ ఆహ్వానించాలి. ప్రతి నియోజకవర్గానికి వెయ్యి మంది చొప్పున మహిళా శక్తి ప్రతినిధులను ఆహ్వానించి.. లక్ష మంది తెలంగాణ తల్లుల సమక్షంలో, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్ నగరంలో జరిగే ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టాలి. సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు , వేం నరేందర్ రెడ్డి , శ్రీనివాసరాజు , సీఎస్ శాంతికుమారి , డీజీపీ జితేందర్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అది ఫార్మాసిటీ కాదు..
# ఇండస్ట్రియల్ కారిడార్

మొదటి పేజీ తరువాయి..

సీపీఐ-సీపీఎం నేతలకు సీఎం ఈ స్పష్టత ఇచ్చారు. "నా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసు కోవడం నా బాధ్యత. అలాంటిది సొంత నియో జకవర్గ ప్రజలను నేనెందుకు ఇబ్బందిపెడతా' అని ప్రశ్నించారు. కాలుష్య రహిత పరిశ్రమలే తీసుకువస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో యువత, మహిళకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉందని, ఆ మేరకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నా నన్నారు. ఈ సందర్భంగా భూసేకరణ పెంపు అంశాన్ని పరిశీలించాల్సిందిగా వామపక్ష నేతలు సూచించగా, రేవంత్ అందుకు సానుకూలంగా స్పందిం చారు. లగచర్ల సంఘటనకు సంబంధించి వామపక్ష నాయకులు సీఎంకు వినతిపత్రం సమర్పించారు.

# కేటీఆర్‌పై సృజన్ రెడ్డి క్రిమినల్ పిటిషన్

మొదటి పేజీ తరువాయి..

అమృత్ టెండర్ల విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా కేటీఆర్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ సృజన్ రెడ్డి పిటిషన్ వేశారు. 2011లో శోధ కన్‌స్ట్రక్షన్స్ ప్రారంభ మయ్యిందని, ఆ కంపెనీకి ఎండీగా కందాల దీప్తిరెడ్డి వ్యవరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సంస్థలో తనకు ఎటువంటి షేర్లు లేవని చెప్పారు. కనీసం తాను కంపెనీ డైరెక్టర్ కూడా కాదని స్పష్టం చేశారు. అయితే శోధ కన్‌స్ట్రక్షన్స్‌తో తనను లింక్ చేస్తూ కేటీఆర్ అందర్నీ తప్పుదారి పట్టిస్తున్నారంటూ సృజన్ రెడ్డి ఫిర్యా దులో పేర్కొన్నారు. అమృత్-2లో ప్యాకేజీ-1 కాంట్రాక్ట్‌ను ఏఎమ్ఆర్-శోధ-ఐహెచ్‌పీ జాయింట్ వెంచర్ కింద దక్కించుకున్నారని ఆయన తెలిపారు. జాయింట్ వెంచర్‌లో కేటీఆర్ చెబుతున్నట్లు శోధకు 80 శాతం కాకుండా, 29 శాతం మాత్రమే వాటా ఉందని సృజన్ రెడ్డి వెల్లడించారు.

అమృత్ పనులకు ఈ-టెండర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో టెండర్లు పిలిచారని, పారదర్శక విధానంలోనే కేటాయింపులు జరిగినా కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. మాజీ మంత్రిగా కేటీఆర్‌కు టెండర్ల విధానంపై స్పష్టమైన అవగాహన ఉందని, అయినా తన వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఆయన తరచూ ఆరోపణలు చేస్తున్నారని సృజన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. లీగల్ నోటీసులు ఇచ్చినా తీరు మార్చుకోనందుకే క్రిమినల్ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు సృజన్ రెడ్డి వెల్లడించారు.

# ప్రజలంతా ప్రధాని మోడీ వెంటే

### సిఎం ఎవరన్నది కూటమి నిర్ణయిస్తుంది
### ఫలితాలపై మాజీ సిఎం ఫడ్ణవీస్ స్పందన

**ముంబై,నవంబర్23(నమస్తే ఉదయం):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి'కూటమి అద్భుత విజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను సైతం అందని రీతిలో సీట్లు సాధించి సునామీ సృష్టించింది. ఈ అఖండ విజయంపై భాజపా సీనియర్ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ప్రజలంతా నరేంద్ర మోదీ వెంటే నిలిచారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఇలాంటి భారీ విజయం సాధించడంలో సహకరించిన మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనేక తప్పుడు ఆరోపణలు, బూటకపు కథనాలను ప్రచారం చేయడం, మతం ఆధారంగా ఓటర్లను వేరు చేయడం వంటి విపక్ష పార్టీల ప్రయత్నాలను జనం విఫలం చేశారన్నారు. తమ కూటమి విజయంపై ముంబయిలో విలేకర్లతో మాట్లాడారు. మహారాష్ట్ర ఓటర్లు, పార్టీ శ్రేణులు, నేతల మద్దతు వల్లే విపక్షాల 'చక్రవ్యూహం'ను విచ్ఛిన్నం చేయడంలో తాను విజయవంతమయ్యానన్నారు. ముఖ్యమంత్రి పదవి విషయంలో ఎలాంటి వివాదం లేదని.. తదుపరి సీఎం ఎవరనే విషయంపై 'మహాయుతి' నేతలు నిర్ణయిస్తారని ఫడణవీస్ స్పష్టం చేశారు. సీఎం ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని పార్టీనే బాలాసాహెబ్ ఠాక్రే నిజమైన శివసేన అని ప్రజలే చూపించారన్నారు. ఇది భాజపా విజయమన్న ఫడణవీస్.. ఇందులో తన పాత్ర చాలా చిన్నదేనని వ్యాఖ్యానించారు.

# పట్టు వదలని 'విక్రమార్కుడు'

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించడమే తరువాయి డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలో ఉన్న వెను వెంటనే జార్ఖండ్‌కు బయలుదేరారు. మొదటి దశలో Jmm, కాంగ్రెస్, rjd, మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటులో కీలక భూమిక పోషించారు. వివాదాలకు తావు లేకుండా సీట్ల పంపకం, ఉమ్మడి ప్రచార వివాహాన్ని ఖరారు చేశారు.

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారు బాధ్యతను భుజానికి ఎత్తుకున్నారు. అభ్యర్థుల ఖరారు తర్వాత జార్ఖండ్ పిసిసి స్తృతస్థాయి సమావేశం, సీనియర్ నేతలు అందరినీ సమావేశపరిచి ఎన్నికల ప్రచారం, ఇతర అంశాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో వారికి బోధ చేశారు.. ఎఐ సి సి జనరల్ సెక్రెటరీ కే సి వేణుగోపాల్, డిప్యూటీ సీఎం భట్టి ఇతర నాయకులు కలిసి మేనిఫెస్టో రూపొందించారు.

ఆ తర్వాత రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ప్రచార షెడ్యూల్, ప్రచారంలో పాల్గొనవలసిన ఇండియా కూటమి నేతల జాబితా ఖరారు వంటి పనులు విజయవంతంగా పూర్తి చేశారు. ఆ తర్వాత విస్తృత ప్రచారం చేపట్టారు.. భారీ బహిరంగ సభల కన్నా బ్లాక్‌స్థాయి సభలకు ఆయన ప్రాధా న్యత ఇచ్చారు. ఇంటింటికి మేనిఫెస్టో.. ఏడు గ్యారంటీలు , మీడియా ప్రాధాన్యత అంటే అంశాలపై ఎక్కడికి అక్కడ నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఓవైపు సభలు నిర్వహిస్తూ మరోవైపు ఇండియా కూటమి నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులను.. అభ్యర్థిని సమన్వయపరిచారు. మూడు దశల్లో సుమారు పది రోజులపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జార్ఖండ్‌లో పర్యటించారు. రాంచి కేంద్రంగా మకాం వేసి తెరవెనక యంత్రాంగం నడిపిస్తూ.. మరోవైపు విస్తృత ప్రచారం నిర్వహించారు.

### ఫలించిన భట్టి ప్రచార ఎత్తుగడ

జార్ఖండ్ రాష్ట్రంలో అంతరాలు తొలగిపోవాలంటే, అందరికీ సమాన హక్కులు కావాలంటే. రాజ్యాంగ పరిరక్షణ ఏకత మార్గం ఇందుకు ఇండియా కూటమి విజయం సాధించి తీరాల్సిందేనని..

మరోవైపు జార్ఖండ్లోని అపారమైన ఖనిజ సంపదపై బిజెపి కన్ను పడింది దీనిని అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్టల చేతిలో పెట్టేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని వివరించారు. ఇది రాష్ట్ర ఖనిజ వనరులు, సంపద జార్ఖండ్ వాసులకు దక్కాలంటే కాంగ్రెస్ కూటమి ని గెలిపించాలంటూ కచ్చితంగా ప్రచారం చేశారు. ఈ రెండు అంశాలు స్థానికులను ఆలోచింపజేశాయి ఫలితంగా ఇండియా కూటమి గెలుపు దిశగా పయనిస్తోంది.



## రెండు రాష్ట్రాల్లోనూ
# అధికారం యధాతథం

(మొదటి పేజీ తరువాయి)

సాధించి, 24 స్థానాల్లో ముందంజలో ఉంది. మహారాష్ట్రలో మొత్తం 288 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 145 ఎమ్మెల్యేలు అవసరం. ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి 32 స్థానాల్లో విజయం సాధించి మరో 24 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అటు భాజపా నేతృత్వంలోని కూటమి 16 స్థానాల్లో గెలిచి, 8 స్థానాల్లో ముందంజలో ఉంది.

ఈ రాష్ట్రంలో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలుండగా.. మ్యాజిక్ ఫిగర్ 41.బర్హైత్‌లో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. గండేలో ఆయన భార్య కల్పనా సోరెన్ ముందంజలో ఉన్నారు. జార్ఖండ్ ఎన్నికల తుది ఫలితాలు రాత్రికి తర్వాత వెల్లడి కానున్నాయి. అయితే ఎన్నికల కమిషన్ ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో భారత కూటమి మెజారిటీ సాధిస్తుందని తెలుస్తోంది. ట్రెండ్స్ ప్రకారం జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ ప్రభుత్వం ఏర్పాటు కానుంది. తాజా సమాచారం ప్రకారం జార్ఖండ్‌లో ఇండియా అలయన్స్ 50 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎన్డీయే 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన 2 స్థానాల్లో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి చూస్తే ఈసారి కూడా జార్ఖండ్‌లో మరోసారి హేమంత్ సోరెన్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరుగుతోంది.

తొలుత పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించి, కొంత సమయం తర్వాత ఈవీఎం యంత్రాల ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. మొదటి పోకడలు ఇప్పుడే ఉద్భవించడం ప్రారంభించాయి. క్రమంగా ఫలితాలపై స్పష్టత వస్తుంది. జార్ఖండ్‌లో 13 నుంచి 27 రౌండ్ల వరకు ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈసారి ఇద్దరు ముఖ్యమంత్రులు, మాజీ ఉపముఖ్యమంత్రులు ఎన్నికల పోరులో ఉన్నారు.

ఒకవైపు భారత కూటమి, మరోవైపు ఎన్డీయే ఉంది. జార్ఖండ్‌లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి బ్రేకపడింది. హేమంత్ సోరెన్ ట్రెండ్స్‌లో పునరాగమనం చేస్తున్నాడు. నిజానికి 24 ఏళ్ల జార్ఖండ్ చరిత్రలో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎప్పుడూ జరగలేదు. అయితే ఈసారి మాత్రం ఆ ట్రెండ్ మారే విధంగా అనిపిస్తోంది. కాగా ఎన్డీయే తరఫున బీజేపీ 81 స్థానాలకు గాను 68 స్థానాల్లో, ఏజేఎస్‌యూ 10 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాయి. జేడీయూకు రెండు సీట్లు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన ఎల్‌జేపీ-రామ్‌విలాస్‌కు ఒక సీటు ఇచ్చారు. 2019 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 79 మంది అభ్యర్థులను నిలబెట్టగా, ఒఏ÷ూజ 53 మంది అభ్యర్థులను ప్రకటించింది.

# మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా చర్చించారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని ఆర్టీసీ సమర్థవంతంగా అమలు చేస్తోందని, సంస్థలోని ప్రతి ఒక్క సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

ఈ పథకంలో భాగంగా ఈ నెల 20 వరకు 111 కోట్ల జీరో టికెట్లకు సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3747 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన టికెట్ల రీయింబర్స్ మెంట్‌ను ఆర్టీసీకి ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోందని వివరించారు.

మహాలక్ష్మి పథకం వల్ల గతంలో నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందని, రాష్ట్ర ప్రజా రవాణా వ్యవస్థకు ఇది శుభసూచకమని అన్నారు. ఈ పథకం అమలుకు ముందు 69 శాతంగా ఆక్యూపెన్సీ రేషియో(ఓఆర్).. ప్రస్తుతం 94 శాతానికి పెరిగిందని గుర్తు చేశారు. మొత్తం ప్రయాణికుల్లో 65.56 శాతం మహిళలే ఉంటున్నారని వివరించారు.

ఈ పథకాన్ని వినియోగించుకుంటోన్న మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుకు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో 1389 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసిందని తెలిపారు. మొదటి విడతలో మహబుబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక బృందాలకు అద్దె బస్సులను అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో మండల సమాఖ్యకు ఒక్కటి చొప్పున అద్దె బస్సులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని బస్ స్టేషన్లను ఆధునీకరించాలని సూచించారు. ఇటీవల ప్రారంభించిన కార్గో హోం డెలివరీని సదుపాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరణించిన, మెడికల్ అన్‌ఫిట్ అయిన సిబ్బంది జీవిత భాగస్వాములకు, పిల్లలకు ఇచ్చే కారుణ్య ఉద్యోగాల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్పతో పాటు హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. వర్గీకరణ అంటే ఇతరుల హక్కులను గుంజుకోవడం కాదన్నారు . జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు న్యాయం జరగడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాదిగలు వేలాది సంఖ్యలో హాజరయ్యారు. మాదిగ, ఉప కులాలు ఆర్థికంగా, సామాజికంగా స్థిరపడాలని ఇతర కులాల హక్కులను గౌరవిస్తూ మాదిగలకు రావాల్సిన హక్కుల ను, ఉద్యోగ అవకాశాలను సాధించుకోవాలని అన్నారు.

ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే దళితులకు భూములు కేటాయించడం జరిగిందన్నారు . కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మాదిగలకు అండగా ఉంటుందని అన్నారు. మాదిగ జాతిలోని ఉపకులాలు అన్ని కూడా సమాన వాటా కోసం కొట్లాడాలని దేశంలో జనాభా ప్రాతిపదికన అందరికీ సమానమైన రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పది సంవత్సరాలు గడిచినప్పటికీ మాదిగలకు ఎలాంటి న్యాయం జరగలేదని, ప్రతి మాదిగ బిడ్డ తమ ఆలోచనలను పెంపొందించు కోవాలని, తమ పిల్లల భవిష్యత్తు కోసం పోరాడాలని హక్కుల సాధనలో నిరంతరం పోరాడుతూనే ఉండాలని అన్నారు...

ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రంలో మాయావతి ముఖ్యమంత్రి అయ్యారని, అందరూ సంఘటితంగా ఉంటేనే ఏదైనా సాధించు కోవచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను రాష్ట్రంలో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ ప్రకటించారన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ వర్గీకరణ అమలుపై వన్ మ్యాన్ కమిషన్ ను నియమించడం జరిగిందన్నారు.

అందులో భాగంగా వన్ మాన్ కమిషన్ 60 రోజుల్లో మాదిగ, మాదిగ ఉపకులాలు తమ అభిప్రాయాలను ఫిర్యాదులను



సూచనలను డిసెంబర్ 14 వ తేదీ వరకు బూర్గుల రామకృష్ణారావు భవన్ లోని కమిషన్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా, ఈమెయిల్ ఆధారంగా అందజేయాలని మంత్రి ఈ ఆత్మీయ సమ్మేళనంలో వెల్లడించారు.

డిసెంబర్ 14 లోపు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా వన్ మెన్ కమిషన్ నివేదిక తయారుచేసి క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేస్తుందన్నారు. నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి సహకారంతో ప్రవేశపెట్టి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేశామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ మొదటి సమావేశాన్ని ఇదే నల్గొండ పట్టణంలో నిర్వహించామన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాలను కాపాడుకునే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. జనాభా ప్రతిపాదికన తమ హక్కులను సాధించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు అందుకు తెగింపు అవసరమన్నారు. ప్రజల్లో ఉన్న అభద్రత భావాన్ని తొలగించేలా నిబద్ధతతో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకత్వం పనిచేయాలన్నారు. ఈ పోరాటం హక్కులను సాధించడం కోసం అన్నారు. మాదిగలు ఆత్మగౌరవంతో జీవించేలా తమ హక్కులను సాధించుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ , కాలే యాదయ్య, ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ మల్లేశం, పిడమర్తి రవి, కొండేటి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ , మాదిగ, మాదిగ ఉపకులాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, నల్గొండ జిల్లా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొత్తకోటలో బిజెపి పార్టీ శ్రేణులసంబరాలు

**కొత్తకోట, నవంబర్ 23(నమస్తే ఉదయం):** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని సాధించినందుకు కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని చౌరస్తాలో శనివారం కొత్తకోట పట్టణ బిజెపి పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి ఫ్లోర్ లీడర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో నీతికి నిజాయితీకి మహారాష్ట్ర ప్రజలు 222,స్థానాలను బిజెపి పార్టీకి పట్టం కట్టారని బిజెపి పార్టీ చరిత్ర సృష్టించిందని చెప్పారు.ఈ సందర్భంగా మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను కేటిదొడ్డి



పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ బి.శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. బలిగెర నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో శనివారం మల్లాపురం శివారులో ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చింతలకుంటకు చెందిన జనార్ధన్, అశోక్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి ఎమ్మెల్యే రోహిత్ రావు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**రాజేంద్రనగర్, నవంబరు 22(నమస్తే ఉదయం):** మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోహిత్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తున్నాడు. శనివారం హవెలిఘనపురం మండలం వాడి గ్రామం లో



నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పర్యటించారు ఇటీవల ఆ గ్రామం లో అగ్ని ప్రమాదం లో గాయపడి చనిపోయిన చిన్నారి సాయి వర్ధన్ కుటుంబానికి 1,00,000/- లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## నృత్య ప్రదర్శనలో పాల్గొన్న గద్వాల విద్యార్థినులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23 (నమస్తే ఉదయం):** బాలల దినోత్సవ సందర్భంగా ఈ నెల 22న దేశ రాజధాని ఢిల్లీలోని జాతీయ బాలభవన్ లో నిర్వహించిన జాతీయ బాలల సమావేశం, ఏకీకరణ శిభిరంలో నృత్య ప్రదర్శనలో తెలంగాణ విద్యార్థినులు పాల్గొన్నారు.



ఈ నృత్య ప్రదర్శనలో గద్వాల బాలభవన్ నుంచి 4గురు విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినులు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఆహుతులను ఆకట్టుకున్నారు. గద్వాలలోని అక్షర స్కూల్ విద్యార్థినులతో పాటు మరో ముగ్గురు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, నవంబరు 23(నమస్తే ఉదయం ఉదయం):** గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక వాడ, మధుబన్ వాటర్ ట్యాంక్ ప్రాంతాలలో ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన జల్పల్లి



పరిసరామిక వాడ, శివాజీ నగర్, పద్మశాలి పురం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధువన్ కాలనీ ఆప్కో కాలనీ పద్మశాలి పురం, అక్షయ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో, త్రిషాల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో, వెంకటేశ్వర కాలనీ, శివశక్తి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్‌లో...** షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం విద్యుత్ ఫీడర్, షాపూర్ పారిశ్రామిక వాడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు, ముచ్చింతల్ విద్యుత్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పెద్ద షాపూర్, గండిగూడ, గన్సిమియగూడ, ఆటోనగర్, గండిగూడ గ్రామం లలో వివిధ పనుల నిర్వాణ నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం..

**రాజేంద్రనగర్,నవంబర్ 23(నమస్తే ఉదయం):** హైదరాబాద్‌లోని టీఎమ్‌టీడీఏయూ (తెలంగాణ మూవీ,టీవీ, డిజిటల్ ఆర్టిస్టుల యూనియన్) ఆధ్వర్యంలో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో,మేఘనాఐడ్ ఆసుపత్రి,యూసఫ్‌గూడ మద్దతుతో నవంబర్ 22,23,24 తేదీల్లో మూడు రోజుల పాటు మెగా వైద్య శిబిరంను చేపట్టారు. శుక్రవారం మొత్తం 142 మంది కళాకారులు పాల్గొనగా ప్రత్యేక అతిథిగా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డైరెక్టర్ వీర్ శంకర్ హాజరయ్యారు.రెండవ రోజు శనివారం 160 మంది హాజరై, వైద్య పరీక్షలు,సంప్రదింపులు పొందారు.జంటనగరాల లేబర్ కమిషనర్ గౌతమి దాస్ ముఖ్య అతిథిగా హాజరై తమ సూచనలు అందించారు.మూడవ రోజు ఆదివారం కావడంతో 300 మంది వరకు హాజరు అవుతారని అంచనా వేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మమిడి హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు.

ఈ వైద్య శిబిరం మెగాస్టార్ చిరంజీవి ప్రేరణతో,ప్రధాన



వైద్యాధికారి డాక్టర్ మాధవి,స్వామి నాయుడు సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టియంటిడిఏయు అధ్యక్షుడు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి బి.నూకరాజు, ఉపాధ్యక్షులు డి.పద్మరేఖ,శ్రీనివాస్ రాథోడ్,ఆల్ కమిటీ చైర్మెన్ నందూరి రాము,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆశ,కోశాధికారి ఎస్ఆర్ఎస్ ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కెపి రెడ్డి,జాయింట్ సెక్రటరీ రజిని



శ్రీకళ,ఈసీ సభ్యులు మాధురి,ఎల్.పద్మ,ర్యాలీ మోహన్ రావు,వాలి సత్య ప్రకాష్,కే.సంజీవరావు,ఆకెళ్ళ గోపాల్ కృష్ణ,మల్లాది వెంకట కుటుంబ శర్మ,జూనియర్ శోభన్ బాబు,కందుల శివ,పిఆర్ఓ గోంగూర శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై బెదిరింపులను ఖండిస్తున్నాం...

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం):** తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని జర్నలిస్టుల పై బెదిరింపులకు పాల్పడటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. శనివారం గద్వాలలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కథనాలు రాసిన జర్నలిస్టులపై స్థానికంగా ఉన్న ఇసుక మాఫియా బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా ఉండటం వల్లే కొంతమంది మాఫియాలాగా ఏర్పడి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని,దీని వల్ల ఇసుక కొరత ఏర్పడి నిర్మాణ రంగా కార్మికులకు సైతం ఉపాధి లేకుండా పోయిందని అన్నారు. ఇసుక అక్రమ రవాణాపైనే




కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల ప్రజా సమస్యల పై కథనాలు రాసే హక్కు బాధ్యతగల ప్రతి జర్నలిస్టుకు ఉందని అన్నారు రాసిన వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, వాస్తవాలు నిరూపణ చేయకుండా ఫోన్లు చేసి జర్నలిస్టుల పై బెదిరింపు ధోరణులకు పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. గతంలో కూడా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న మాఫియాను అడ్డుకోవడానికి వెళ్ళిన సందర్భంగా జర్నలిస్టులు అధికార యంత్రాంగంపై దుర్భాషలాడటం,దాడులు జరిపిన ఘటనలు కూడా జిల్లాలో ఉన్నాయన్నారు. తక్షణమే పోలీసు,అధికార యంత్రాంగం స్పందించి జర్నలిస్టులను బెదిరింపులకు గురి చేసిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

# వేరు వేరు కేసులలో నిందితులు అరెస్టు..

## చోరి కేసులో ఒకరు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ఒకరు అరెస్టు

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం):** గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వేరు వేరు కేసులలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు చెప్పారు. చోరీ కేసులో ఒకరు అరెస్టు కాగ, ప్రభుత్వ ఉద్యోగా ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేశారు. చోరీ కేసులో నిందితుడి నుంచి రూ.3,10,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... అలంపూర్ మండలం ఇమామ్ పూర్ గ్రామానికి చెందిన కుర్వ సిద్దన్న అనే వ్యక్తి ఈనెల 7న తన కుమారునితో కలిసి ఫ్లాట్ రిజిస్టర్ చేయడానికి గద్వాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రాగ, పని ముగించుకుని అందుకు సంబంధించిన డబ్బులను కారులో పెట్టుకుని భోజనానికి కలెక్టరేట్ ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి హోటల్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో నగదును పెట్టి కారును సెంట్రల్ లాక్ చేసి వెళ్లగా గుర్తు తెలియని నిందితులు కారు అద్దాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.3,60,000 నగదును ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ కుమార్ దర్యాప్తు ప్రారంభించారు. సిసి కెమెరాలు, ఇతర సాంకేతిక నైపుణ్యం ఆదారంగా నలుగురు కలిసి నేరం చేసినట్లు గుర్తించారు. నిందితుల కోసం నిఘా ఉంచగా నిందితులలో ఒకరు నెల్లూరు జిల్లా కప్పట్రాళ్ల తిప్ప బిట్రగుంట గ్రామానికి చెందిన ప్రసంగి శనివారం ఉదయం ఎర్రవల్లి చౌరస్తాలో



అనుమానస్పదంగా తిరుగుతుండగా గద్వాల టౌన్ పోలీసులు అరెస్టు చేసి నిందితుడి నుంచి రూ. 3,10,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ రావు, గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్, సిసిఎస్ సిబ్బంది చంద్రయ్య, ఇస్మాయిల్, రామకృష్ణ, బాషా, రాజు యాదవ్, శ్రీనులను జిల్లా ఎస్పీ అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు. అదే విధంగా నిరుద్యోగులకు రైల్వే శాఖలో, హెల్త్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాలు ఇపిస్తామని బాధితుల నుండి డబ్బులు తీసుకొని నిరుద్యోగులను మోసగించిన కేసులలో ఇద్దరిని అరెస్టుచేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల మండలం వెంకంపేట గ్రామానికి చెందిన అశోక్ కుమార్ కు అదే గ్రామానికి చెందిన యువరాజ్ జిల్లా ఆరోగ్య శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇపిస్తానని మాయమాటలు చెప్పి ఫిబ్రవరి నెలలో బాధితుడి నుంచి విడతల వారిగా రూ.2,50,000 తీసుకున్నాడు. ఎక్కడ ఉద్యోగం ఇప్పించకపోవడంతో బాధితుడు అశోక్ కుమార్ అక్టోబర్ 28న గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

అదే గ్రామానికి చెందిన వినోద్ కుమార్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.58,000 యువరాజు తీసుకున్నాడు. బాధితుడు అశోక్ కుమార్ ఫిర్యాదు మేరకు గద్వాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈనెల 16న యువరాజు అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అదేవిధంగా రైల్వే డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. గద్వాలకు చెందిన చాకలి చిన్న నరసింహులుకు సరిత అనే టీచర్ ద్వారా అంకితతో పరిచయం అయింది. అంకిత ఆమె భర్త జగదీశ్వర్ రెడ్డి 45 రోజులలో చాకలి నర్సింహులకు రైల్వే డిపార్ట్మెంట్ ఉద్యోగం ఇపిస్తామని లేని యెడల తీసుకున్న డబ్బు తిరిగి ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి బాధితుడి నుంచి రూ.6 లక్షల తీసుకున్నది. పలుమార్లు ఉద్యోగం ఎప్పుడు ఇప్పిస్తారని అడిగే కొద్ది సమయం పడుతుందని దాట వేస్తుండడంతో తాను మోసపోయానని గ్రహించి బాధితుడు గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని పేర్కొన్నారు.

ఈ మేరకు కేసు నమోదు చేసిన గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిఘా పెట్టిన పోలీసులు శనివారం వనపర్తి లో నిందితుని ఇంటి వద్ద ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకోవడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఉద్యోగాలు ఇపిస్తామని మోసం చేసిన కేసుల్లో ఇద్దరు నిందితులను వేరు వేరుగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గద్వాల డిఎస్పీ సత్యనారాయణ, సీఐ టంగుటూరి శ్రీను, టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## భవాని కాలనీ శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి సన్నిధి నుంచి కీసర గుట్ట సన్నిధికి..లోక కళ్యాణార్థం పాదయాత్ర..

**రాజేంద్రనగర్,నవంబర్ 23(నమస్తే ఉదయం):** ప్రముఖ శైవ క్షేత్రం కీసర గుట్ట దైవ దర్శనానికి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి ఔరాది రమేష్,మాడపటి కిషోర్ కుమార్,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాల టీమ్ సభ్యులు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు.శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు పాదయాత్ర కొనసాగింది.లోక కళ్యాణార్థం ఈ పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు మూడుసార్లు కీసర గుట్టకి పాదయాత్ర చేశామని,విజయవంతంగా పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దాదాపు 56 కిలోమీటర్ల మేర శివ నామ స్మరణతో పాదయాత్రగా వెళ్లి కీసరగుట్టలోని శివాలయాన్ని దర్శించుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి కీసరగుట్టకు ప్రతి కార్తీక మాసంలో పాదయాత్రగా వెళ్తున్నారు.ఆ శివయ్య దయతో ప్రతి ఏడాది పాదయాత్రగా వెళ్లి కీసరగుట్ట లోని శివయ్యను దర్శించుకోవడం జరుగుతుందని సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా పాదయాత్ర చేసిన సభ్యులకు పూలమాలలు,శాలువలతో కీసరలో నవరత్నాల గ్రూప్ చైర్మన్ శీలం తిరుపతిరెడ్డి,సూరెడ్డి సాయిరెడ్డి,సూరెడ్డి కరుణాకర్ రెడ్డి,సూరెడ్డి సాయి కృష్ణారెడ్డిలు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ పాదయాత్రలో సూరెడ్డి రణధీర్



రెడ్డి,మెక్కొండ ప్రేమ్ రాజ్ లు పాదయాత్రలో పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 23(నమస్తే ఉదయం):** గద్వాల జిల్లా కన్వింగ్ కమిటీ సమావేశం చందు అధ్యక్షత న జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం పేరు మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ధ్వంసమైన విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిరక్షించే చర్యలు కనబడుట లేవని అన్నారు ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యా వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుమీద లక్షల రూపాయలు వసూలు చేస్తుంటే కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు ప్రధానంగా



రాష్ట్రంలో సుమారుగా 8000 కోట్ల పైన పెండింగ్ లో ఫీజు పియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయని ముఖ్యమంత్రి గారు బకాయిలను క్లియర్ చేస్తామని చెప్పి కూడా మాట మరిచారని అన్నారు. ముఖ్యంగా గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని విద్యార్థులు చనిపోయిన కూడా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. గురుకులాలు మంత్రులు ఎమ్మెల్యేలు ఇప్పటికీ సందర్శించడం లేదని అన్నారు. గురుకులాలకు అద్దె చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యాసంస్థకు తాళం వేసే పరిస్థితి దాపురించిందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఉన్నత విద్య కేంద్రాలో సమస్యలు పరిష్కరించాలి అని ప్రభుత్వం డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరినారు అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే దిశగా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు విద్యార్థి సంఘాలు తో చర్చించాలని కోరినారు..

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ ,వెంటేష్, మోషి,చందు,తదితరులు పాల్గొన్నారు.





# పుష్ప2తో డాల్బీ విజన్ స్టార్ట్

డాల్బీవిజన్ టెక్నాలజీ దీని గురించి ప్రస్తుతం తెలియని వారు ఎవ్వరూ ఉండరు. ఆడియన్స్‌కి ఇదొక విభిన్నమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీని అన్నపూర్ణ స్టూడియోస్ లో కొత్తగా డాల్బీ విజన్ ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇఫ్ఫీ సినీ వేడుకలో పాల్గొన్న టాలీవుడ్ కింగ్ నాగార్జున దీని గురించి మాట్లాడారు.

దర్శకుడు రాజమౌళి ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని డాల్బీ విజన్ టెక్నాలజీ సాయంతో తెరకెక్కించాలని భావించాడని, కానీ మన దేశంలో డాల్బీ విజన్ స్టూడియోలు లేకపోవడంతో ఆయన జర్మనీ వెళ్లి పనులు పూర్తి చేసుకున్నారని వివరించారు.

ఇప్పుడు దేశంలో మొట్టమొదటిసారిగా డాల్బీ విజన్ టెక్నాలజీని తాము అన్నపూర్ణ స్టూడియోలో ఏర్పాటు చేశామని, పుష్ప 2 ది రూల్ చిత్రంతో ఈ సరికొత్త టెక్నాలజీని ప్రారంభిస్తున్నామని నాగార్జున చెప్పారు. ఈ వరల్డ్ క్లాస్ టెక్నాలజీని తొలిసారిగా తాము అందుబాటులోకి తీసుకువస్తుండడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.





# స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్"ను ప్రారంభించిన దర్శక దిగ్గజం

స్టార్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అత్యాధునిక లివర్ సంరక్షణ, ట్రాన్స్‌ప్లాంటేషన్ సేవల కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రముఖ సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ప్రారంభించారు.

హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడాలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమౌళి.. స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రపంచ స్థాయి సదుపాయాలతో సిద్ధం చేసిన నిర్వహకులను అభినందించారు. ఈ సందర్భంగా దర్శక దిగ్గజం ఎస్-ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. "స్టార్ లివర్ ఇన్‌స్టిట్యూట్ లాంటి సంస్థ మన హైదరాబాద్‌లో ప్రారంభం కావడం ఎంతో గర్వకారణం. లివర్ అనేది మన శరీరానికి ముఖ్యమైన భాగం. ఇలాంటి విభాగానికి ప్రత్యేకమైన సంరక్షణ అందించేందుకు ప్రపంచ స్థాయి సదుపాయాలతో రూపొందించిన ఈ ఇన్‌స్టిట్యూట్ ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ఖాయం. డాక్టర్ రవీంద్రనాథ్ గారు, డాక్టర్ మెట్టూ శ్రీనివాస్ రెడ్డి గారు, ఇక్కడి బృందం అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ఇన్‌స్టిట్యూట్ కేవలం హైదరాబాద్ మాత్రమే కాదు, దేశం మొత్తం గర్వించే స్థాయికి ఎదుగుతుంది." అని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

ప్రతిష్టాత్మక, భారీ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ((SVCC) సంస్థ మరో భారీ ప్రాజెక్ట్‌ను, ఆసక్తికరమైన చిత్రాన్ని నిర్మిస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ చిత్రాన్ని మరో ప్రముఖ నిర్మాణ సంస్థ సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌తో నిర్మాణం చేస్తుంది ఎస్వీసీసీ సంస్థ. ఈ సంస్థలు సంయుక్తంగా గత ఏడాది సాయి దుర్గా తేజ్, సంయుక్త మీనన్‌లతో కార్తీక్ దండు దర్శకత్వంలో బ్లాక్‌బస్టర్ 'మిస్టికల్ థ్రిల్లర్ 'విరూపాక్ష' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు 'విరూపాక్ష' చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటి చెప్పిన కార్తీక్ దండు దర్శకత్వంలోనే ఈ తాజా చిత్రాన్ని భారీ చిత్రాల మేకర్ ప్రముఖ బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ కూడా వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్‌గా ఉండటం ఈ సినిమాకు మరో ఆకర్షణ. కాగా ఈ చిత్రంలో వైవిధ్యమైన చిత్రాలతో ప్రామిసింగ్ కథానాయకుడిగా పేరున్న యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా నటిస్తున్నారు. శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆసక్తికరమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఒక అద్భుతమైన కన్ను ప్రతీకతో పాటు, రాక్ క్లైంబింగ్ టూల్స్‌తో ఓ పర్వతంపై నిలబడి ఉన్న నాగ చైతన్య కనిపించారు. ఇది ప్రేక్షకులలో భారీ ఆసక్తిని రేకెత్తించింది.







## యు.ఎస్.లో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్

సంచనాలకు కేరాఫ్‌గా మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్ట్స్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాను రూపొందిస్తున్నారు. తాజాగా 'గేమ్ చేంజర్' మరో సెన్సేషన్ క్రియేట్ చేయటానికి సిద్ధమైంది. ఇండియన్ సినీ హిస్టరీలో ఇప్పటి వరకు మరే సినిమా చేయని అద్భుతాన్ని ఆవిష్కరించనుంది. డిసెంబర్ 21న అమెరికాలో 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. కర్టిస్ కల్‌వెల్ సెంటర్, 4999 నామన్ ఫారెస్ట్, గార్‌లాండ్ టి.ఎక్స్ 75040 ఈ ముందస్తువేడుకి వేదిక కానుండటం విశేషం. చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖులందరూ ఈ వేడుకకి హాజరుకాబోతున్నారు. సినిమాపై అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరుకున్న క్రమంలో ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో ఇంత భారీగా జరగనున్న వేడుక అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను ఎంతగానో పెంచుతోంది. ఛరిష్మా డ్రీమ్స్‌పై ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్‌గా ఇండస్ట్రీ, యు.ఎస్ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిటర్ సర్కిల్‌లో, ఎంట్రప్రెన్యూరర్‌గా బిజినెస్ సర్కిల్‌లో గుర్తింపు సంపాదించుకున్న రాజేష్,.. యు.ఎస్‌లో ఓ తెలుగు సినిమాకు ఇప్పటి వరకు జరగలేదు..జరగబోదు అనేంత భారీ స్థాయిలో గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నారు. రామ్ చరణ్‌పై అభిమానంతో రాజేష్ కల్లెపల్లి ఇంత పెద్ద ఈవెంట్‌ను చేయనుండటం అనేది ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## నాగ చైతన్యకు బర్త్ డే విషెస్ తెలిపిన తండేల్ టీం


యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్ హ్యూజ్ బజ్ సృష్టిస్తోంది. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి విడుదలైన తర్వాత ఎక్సయిట్మెంట్ నెక్స్‌ట్ లెవల్ కి చేరుకుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచి, ఇన్‌స్టంట్ హిట్ అయింది. నాగ చైతన్య, సాయి పల్లవి జోడిగా కనిపించిన బుజ్జి తల్లి మెలోడిక్ మాస్టర్ పీస్‌గా నిలిచి, సినిమా మ్యూజికల్ జర్నీకి చార్ట్‌బస్టర్ టోన్‌ని సెట్ చేసింది.



నాగ చైతన్య పుట్టినరోజు జరుపుకుంటున్నారు. నాగ చైతన్యకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, తండేల్ మేకర్స్ పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. చేతిలో బరువైన యాంకర్‌ను పట్టుకుని, వర్షపు తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించారు, అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, పవర్ ఫుల్ ప్రజెన్స్ దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుంది. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ గా నిలవనుంది. నాగ చైతన్య పొడవాటి జుట్టు, మ్యాసీ గడ్డంతో రగ్గడ్ అవతార్ లో కనిపించారు. తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ తో అభిమానులను ఆకట్టుకోవడం ఖాయం. నాగ చైతన్య తండేల్ రాజు పాత్రను పోషించిన విధానం ఇండియన్ సినిమాలో చిరకాలం గుర్తుండిపోతుంది.


## మెగా ఇంట్లోకి రీతూవర్మ

పెళ్ళి చూపులు చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రీతూవర్మ అందరికీ పరిచయం ఉన్న అచ్చ తెలుగమ్మాయి. తెలుగులో మంచి టాలెంట్ ఉన్న హీరోయిన్లలో ఒకరుగా పేరు తెచ్చుకుంది. స్వాగ్ సినిమాతో పలకరించిన రీతూవర్మ అడపా దడపా సినిమాల్లో నటిస్తూ వస్తూ..తాజాగా స్వాగ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫొటోలను షేర్ చేస్తుంటుంది. మెగా కుటుంబంలో ఎక్కడ ఏ చిన్న ఫంక్షన్ జరిగినా కచ్చితంగా కనపడుతుంది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. మెగా కుటుంబంతో అంత మెరుగైన సంబంధాలు రీతూవర్మకు ఎలా ఉన్నాయబ్బా అనుకుంటున్నారు. ఒక మెగా హీరోను ప్రేమించిందని, అందుకే అక్కడ జరిగే వేడుకలకు వెళుతుంటుందని, ఆమె ప్రేమను ఇరువైపులా కుటుంబాలు ఒప్పుకున్నాయంటున్నారు. అయితే ఏ మెగా హీరోను పెళ్లి చేసుకుంటుందనే విషయం సస్పెన్స్ గా మారింది. స్టార్ హీరోయిన్ గా మారడానికి ప్రయత్నాలు తెలుగుతోపాటు, తమిళం, మళయాళ భాషల్లో నటిస్తూ స్టార్ హీరోయిన్ గా మారడానికి ప్రయత్నాలు చేస్తున్న అచ్చ తెలుగమ్మాయి రీతూవర్మ చేసుకోబోయే మెగా హీరో ఎవరబ్బా అంటూ సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. ఒక్కొక్కరు ఒక్కో పేరు చెబుతున్నారు. ప్రస్తుతం మెగా కుటుంబంలో పెళ్లి కాకుండా మిగిలివున్న హీరోలెవరు అనే లెక్క తీస్తున్నారు. ఫలానా హీరో అంటూ ఒకరు కామెంట్ పెడుతుంటే కాదు.. మరో హీరో అంటూ మరో నెటిజన్ కామెంట్ పెడుతున్నారు. ఇంతకీ ఇవరన్న సస్పెన్స్ మాత్రం ఇంకా వీడలేదు.



## మరింత వైభవంగా 'సినిమాటికా ఎక్స్‌పో' : పి.జి. విందా

2004 లో వచ్చిన అవార్డ్ విన్నింగ్ మూవీ గ్రహణం తో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన పి.జి. విందా, తన అసాధారణ ప్రతిభతో అనతికాలంలోనే గొప్ప ఛాయాగ్రాహకుడిగా పేరు పొందారు. ది లోటస్ పాండ్ చిత్రంతో దర్శకుడిగానూ తనదైన ముద్ర వేశారు. రెండు దశాబ్దాలుగా సినీ రంగానికి సేవ చేస్తున్న పి.జి. విందా, ఎప్పటికప్పుడు నూతన సాంకేతికలను పరిచయం చేయడంలోనూ ముందుతుంటున్నారు. ఈ క్రమంలోనే సినిమా నైపుణ్యం మరియు సాంకేతిక ఆవిష్కరణల గొప్ప వేడుక 'సినిమాటికా ఎక్స్‌పో'కు శ్రీకారం చుట్టారు. ఇటీవల హైదరాబాద్‌లోని నోవాటెల్ లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రటరీ ఎస్. కృష్ణన్, తెలంగాణ ప్రభుత్వ %ఖజుడజ% మరియు పరిశ్రమలు %డ% వాణిజ్యం ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎందరో సినీ దిగ్గజాలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. సరికొత్త సాంకేతికతను పరిచయం చేయడంతో పాటు, యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ.. హైదరాబాద్ ను సినిమా మరియు డిజిటల్ క్రియేటివిటీ కేంద్రంగా మలచడమే లక్ష్యంగా 'సినిమాటికా ఎక్స్‌పో' అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన పి.జి. విందా పలు ఆస్తికర విషయాలను పంచుకున్నారు. 2004 వచ్చిన గ్రహణం చిత్రంతో సినిమాటోగ్రాఫర్ గా నా ప్రయాణం మొదలైంది. అప్పటి నుంచి మీడియా నాకు ఇస్తున్న సపోర్ట్ ను మరువలేను. గ్రహణం సినిమాటోగ్రఫీకి నాకు ఎన్నో ప్రశంసలు దక్కాయి. నిజానికి ఆ సమయంలో డిజిటల్ అంతగా లేదు. ఇండియాలో తొలుత డిజిటల్ చిత్రీకరణ జరుపుకున్న సినిమాల్లో గ్రహణం ఒకటి. రాబోయే ఐదు, పదేళ్లలో డిజిటల్ దే హవా ఉంటుందని అప్పుడే చెప్పాను. నా అంచనానే నిజమైంది.




**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733